# GOVERNMENT DEGREE COLLEGE, SHANTHINAGAR

**Jogulamba Gadwal Dist., Telangana State**

## Mana Uru Mana Charitra

MY VILLAGE: Mandoddi MANDAL: Ieeja DISTRICT: Jogulamba Gadwal

**STUDENT STUDY PROJECT 2022-23**

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

**&**

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1 | K R Hemanth Kumar | 20033089129531 | B.A (HEP) |
| 2 | K R Goverdhan | 20033089129030 | B.A (HEP) |
| 3 | S K Khajha Husain | 20033089129542 | B.A (HEP) |
| 4 | K R Gangothri | 20033089468007 | B.Sc (MPCS) |

SUPERVISOR :

**P. Jiva Jayaraja Guru**

(College Coordinator)

Principal

PRINCIPAL
GOVT. DEGREE COLLEGE,
SANTHINAGAR-509126
JOGULAMBA GADWAL (Dist.)

# గ్రామ చరిత్రల నిర్మాణానికి ప్రశ్నావళి.

## భౌగోళిక నైసర్గిక స్వరూపం:-

**జలవనరులు:-** మా గ్రామం పేరు మానదొడ్డి మా గ్రామంలో వాగులు, వర్రెలు, పిల్ల కాలువలు, కుంటలు, ఇంకుడు గుంతలు, బావులు, బోర్ బావులు మొదలైనవి ఉన్నాయి. వీటిలోని నీరు మా గ్రామంలో వ్యవసాయ దారులు పంటలు పండిస్తారు. ఈ నీరుని వ్యవసాయానికి ఉపయోగిస్తారు.

**వనరులు:-**

మా ప్రాంతంలో కొండలు, గుట్టలు వంటివి లేవు, మా ప్రాంతంలో వ్యవసాయానికి మించి ఎర్ర నేలలు, అలగే బంజరు భూములు ఉన్నాయి ఉమ్మడి భూములు లేవు అలగే మా ప్రాంతంలో నివాస ప్రాంతాలు ఉన్నాయి. మా గ్రామంలో అడవులు లేవు వ్యవసాయా

భూములుగా మార్చారు అవి ఇప్పుడు వ్యవసాయా
-నికి యోగ్యమైన భూమిగా, అనుకూలంగా
ఉన్నాయి.

**చారిత్రక అంశాలు:-**

మాగ్రామం పూర్వం పెద్దలు
ఏర్పరిచారు. ఇప్పుడు కూడా మాగ్రామం పేరు
మానవపాడునే ఉంది మా గ్రామం కాలానుసారంగా
ఎన్నో మార్పులు చెందుతూ వస్తుంది అవి రోడ్లు
నిర్మాణం బడి నిర్మాణం మరికొన్ని కాలువలు మంచి
పెద్ద పెద్ద ఇండ్లు నిర్మాణం వంటి మార్పులు
జరుగుతునే ఉంది అలాగే అభివృద్ధి జరుగుతుంది

మావూరికి మానవపాడు అని
పేరు రావడానికి ప్రత్యేకత మాహరి మాధవ స్వా
-మి సన్నిధి దేవుని పేరుమీదుగా మా గ్రామం
పేరు నిర్ణయించారు.

మా గ్రామంలో ఏలాంటి శాసనలు
కాని, గ్రంథాలు కాని లేవు,

మాగ్రామంలో ఏలాంటి
పాటిదిబ్బలు, పాత నిర్మాణాల అవశేషలు
ఏలాంటివి కూడా లేవు.

మా గ్రామంలో ప్రజలు తమ జీవిన-న్ని సహజ సిద్ధంగానే కొనసాగిస్తున్నారు అలాగే తమ పనులను వృత్తులలో పని చేస్తు వచ్చిన డబ్బుతో తమ తమ కుటుంబ అవసరాలను తీర్చి పోషించుకుంటున్నారు. కొందరు వ్యవసాయం చేస్తారు.

మా గ్రామంలో సామాజిక వర్గాలు. బలహీన వర్గాలు అనే భేదం లేకుండా అందరు సమానంగా తమ జీవనం గడుపుతున్నా-రు. అందరు వ్యవసాయ పనులు చేస్తు జీవనాన్ని గడి పేస్తు ఉన్నారు.

## ఆర్థిక అంశాలు:-

మా గ్రామంలో రైతులు అనేకమై-న పంటలు సాగు చేస్తారు. అందులో ఉల్లి, వరి, పత్తి. మిరప. బుడ్డలు, మొక్కజొన్న, మరియు జొన్నలు, మొదలైన పంటలు సాగు చేస్తారు వరి నుంచి బియ్యం, పశువులకు ఆహారం వరిగడ్డి మొక్కజొన్న నుంచి జొన్నలు నుంచి పిస్త వంటివి పత్తి నుంచి పొట్టి తిండికి కట్టెలు మొదలైనవి రోజు వారి జీవనానికి ఉపయోగ పడుతాయి.

మా గ్రామంలో పూర్వం పెద్దలు

విద్యుత్ తో సాంకేతికం తీసుకున్నా వారి తెలివిని ఉపయో-గించి వర్షము వచ్చినప్పుడు కుంటను ఏర్పరిచి వర్షపు నీటిని కుంటలలో నిల్వ చేసేవారు, అలాగే బావులనుంచి ఎడ్లతో మోటసహాయముతో నీటిని తోడి అనేరకాలతో వ్యవసాయం చేసేవారు. అలాగే బావులు త్రవ్వి. చెరువులు త్రవ్వి. వర్షపు నీటిని నిల్వ చేసి వ్యవసాయానికి ఉపయోగించి పంటలు పండించేవారు ఈవిధంగా విద్యుత్ సాహాయం ఉండేది కాదు.

మా గ్రామంలో అనేక వృత్తులవారు ఉన్నారు అందులో. కుర్వ. గొల్ల వాళ్ళు. గొర్రెలు. వ్యవసాయం చేస్తున్నారు, కమ్మరి, కంసలి, వారు. బంగారు ఆభరణాలు తయారు చేస్తున్నారు. కుమ్మరి వాళ్ళు కుండలు, వడ్రంగి వారు చెక్క పని. ఎరుకల వాళ్ళు ఈత బుట్టలు, గంపలు. చాపలు తయారు చేయడం చెప్పులు కుట్టే వాళ్ళు చెప్పులు కుట్టడం తియగోళ్ళు చేపలు పట్టడం నేసేవాళ్ళు బట్టలు అల్లడం మొదలైన వృత్తుల వారు.

ఉన్నారు అందులో కొందరు తమ వృత్తులను కొనసా-గిస్తున్నారు మరికొందరూ తమ వృత్తిని వదిలేసి వ్యవసాయ పనులు చేస్తున్నారు.

మా గ్రామంలో వరి పంటలే బాగా పండుతాయి. అలాగే పశువులు, గొర్రె పెంపకం చాలా వరకు ఉంది. ఆవులు, బర్రెలు, ఎద్దులు, గొర్రెలు, రోజువారి జీవనంలో ఒక భాగంగా జరుగుతుంది.

పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం లేక ముందు దీపాల వెలుగులో చదువుకునే వారు కానీ 2001 జనాభా లెక్కల ప్రకారం ఇంకా విద్యుత్ సౌకర్యం 44% మంది ప్రజలకు అందటం లేదు.

మా గ్రామంలో వీధి వీధికి వీధి దీపాలు ఉన్నాయి అలాగే ట్రాన్స్‌ఫార్మర్లు వాటికి మైనలు కూడా ఉన్నాయి అలాగే విద్యుత్ కూడా రోజంతా ఉంటుంది. మా గ్రామంలో విద్యుత్ సౌకర్యం కలదు.

## పాఠశాలకు విద్యుత్ సౌకర్యం

వచ్చిన తొలినాళ్ళలో విద్యుత్ అనే పదాని ఆశ్చర్యంతో కలిగిన ఆనందం ఉంటుంది. అలాగే అన్ని పనులు కష్టతరంగా కాకుండా సులభంగా జరుగుతాయి. ప్రస్తుతం విద్యుత్ అనే పదం సులువుగా అయిపోయింది ఎందుకంటే ప్రజల నిజ జీవితంలో విద్యుత్ ఒక భాగమైపోయింది.

మా గ్రామంలో పూలతోటలు పండ్లతోటలు. మనసుకే చాలా వినోదాని ఆహ్లాదాన్ని కల్గిస్తాయి. అలాగే మనస్సుని సంతృప్తి పరుస్తాయి. మా గ్రామంలో చాలా మంది వ్యాపారస్తులు ఉన్నారు.

మా గ్రామానికి సంబంధించిన ప్రత్యేకమైన పండుగాలు, బతుకమ్మ, దసరా, దీపావళి. మరియు సంక్రాంతి ఎందుకంటే సంక్రాంతి రోజు మా ఊళ్లో జాతర జరుగుతుంది జాతర రోజున ప్రకర ఊర్ల నుంచి జనం తండోప తండాలుగా కదిలి వచ్చి మా ఊరి దేవున్ని దర్శించుకొని జాతర చేసుకొని వెళ్తారు.

మా గ్రామంలో గ్రామ చరిత్ర

తెలిసిన ఏమో వృద్ధులు కానీ రాజకీయ నాయ-కులు పాపకాయ కాని లేవు.

ఒకప్పుడు గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ ఉండేది కాదు అప్పుడు మురికి నీటిని ఇంటిబయట పారబోసేవారు కాని ఇప్పుడు. మురికి కాలువలను నిర్మించుకొని వాటిలో పారబోస్తున్నారు రోడ్లు నిర్మించుకున్నారు స్వచ్ఛ భారత్ అంటూ రోడ్లను మురికి కాలువలను శుద్ధి చేస్తున్నారు. హరిత హారం అంటూ మొక్కలు నాటడం ఒకప్పు నాటని. నీలక స్థావులలో తెచ్చుకునేవారు కాని ఇప్పుడు వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగింది ఇంటింటికి నల్లాలు ఉన్నాయి.

ఒకప్పుడు ప్రజలు పొయ్యి మీద బుడ్డకొన్ని, రాగి గంజి, సంకటి, కొర్రు బువ్వ తినేవాళ్ళు కాని ఇప్పుడు అందరు గ్యాస్ మీద వండుకొని తింటారు. ఈ మధ్యకాలంలో జంక్ ఫుడ్ తినడం వలన అనారోగ్య సమస్యలు ఎక్కువవి. అలాగే జీవన విధానం మార్పులు జరుగుతూనే ఉన్నాయి

వృత్తులలో ఏ వృత్తి వారికైనా ఆ వృత్తికే వారికి గొప్ప ఎందుకంటే వారి వృత్తి చేస్తునే జీవితం కొనసాగిస్తారు. ఏపని పని వారికే గొప్ప నాదృష్టిలో అన్ని వృత్తులు సమానమే.

## సామాజిక అంగాలు:-

మానవోత్పత్తి క్రమంలో కులాల, మతాలమధ్య మంచి అనుబంధం ఉంది. అప్పట్లో. పెరికాలు శారాయితం అని భేదాలు ఉండేవి కాని ఇప్పుడు అలా కాదు అన్ని పండుగాలు కలసి చేసుకుంటున్నారు. పీర్ల పండుగలాంటి జాతరలను, ఉత్సవాలను కలసి మెలసి చేసుకుంటున్నారు.

వివిధ సామాజిక వర్గాల మధ్య సహకారింపు కూడా చక్కగా ఉంటాయని చెప్పువచ్చు. ఇప్పుడు బలహీన వర్గాలు. సామాజిక వర్గాలు అని తేడాలు, భేదాలు లేకుండా సమానం పనులు చేయటం సమానంగా ఉండటం వలన ఇప్పటి కాలంలో సామజంలో సామజిక వర్గాల మధ్య సహకరింపులు చాలా చక్కగా ఉన్నాయని చెప్పుకోవచ్చు.

## సాంస్కృతిక అంశాలు:-

మా గ్రామంలో సంక్రాంతి పత్యేక
మైన పండుగా ఎందుకంటే సంక్రాంతికి మా గ్రామం
జాతర దానిలో భాగంగా ఆటలు పాటలు, ఆ పాటు
డ్యాన్స్ ప్రోగ్రామ్స్. కబడ్డీ. క్రికేట, వాలీబాల్
ఎడ్లలతో బండ ఈడ్గే ప్రోగ్రామ్స్, ముగ్గుల
పోటీ. మొదలైనవి. ఉంటాయి ఈ పోటిలలో
గెలిచిన వారికి money Prize కూడా ఉంటుంది
దానిలో ప్రథమ. ద్వితీయ. తృతీయం. వంటి
బహుమతులు ఇస్తారు. అదే. జాతరలో
భాగంగా. రికార్డ్ డ్యాన్స్. డైలాగ్‌లు వంటివి.
జాపారా వంటివి చూడటానికి ఏకులవగా
ఉత్సాహంగా ఉంటుంది అలాగే రథోత్సవం
జరుగుతుంది అలగే మా ఊరి జాతరికి. అలాగే
ఆట పాటలలో పాల్గొనటానికి. పాల్గొని
బహుమతులను గెలుచుకోవటానికి జాతరని
చూడటానికి ప్రకట ఊర్ల నుంచి
ప్రజలు తండోపతండాలుగా కదిలి వస్తారు.

మా గ్రామం ప్రత్యేకమైన పండుగ.

సంక్రాంతి) మా గ్రామం ఆ రోజునా ఉత్సవంగా
ఉంటారు ఈ పండుగ మొత్తం 4 రోజు జరుపుకుటం
మొదటి రెండు రోజుల భోగి జరుపుకుటం.
మూడవ రోజు. పండుగ చేస్తారు. ఆ రోజునా
బసవన్నలతో ఆట ఆడిస్తు. మనకి నమస్కారం
చేయిస్తు గంగిరెద్దుకి కావలసిన చీరలు
కొత్త బట్టలు ఇస్తాము. అలాగే గంగిరెద్దు
వచ్చిన విద్యలు చూపిస్తుంది అలాగే ముగ్గులు
గొబ్బెమ్మలు. రంగు రంగుల ముగ్గులు వేసి పెడుతారు
అలాగే దాసరి నారాయణులు వస్తారు
అయిన పాట పాడి దానం ఇవ్వమని
కోరుతారు. అలాగే బియ్యం, కొన్ని కూరగాయలు
దానం ఇస్తారు. అలాగే దేవుని రథం
పెద్ద బొప్పి రథోత్సవం జరుపుతారు.
జరుపుతారు. అలాగే సంక్రాంతి రోజునా
ఈ ఘనంగా జాతర జరుపుకుంటాం.

మారుతున్న కంపెనీలు వారి
రచనలు అలంకృత అముద్రిత రచనల తెలిపే
త్రి) గ్రంథాలు వివరించి తెల్పు.

అక్షరాస్యత అనేది ఎక్కువగా ఉంది చెప్పుకోవచ్చు అప్పట్లో చదువు చెప్పేవారు లేక నిరక్షరాస్యులుగా చాలా మంది ఉన్నారని చెప్పవచ్చు ప్రస్తుతం అక్షరాస్యత ముమ్మాటికి పెరుగుతు వస్తుందని చెప్పుకోవచ్చు దానితో పాటు నిరుద్యోగం కూడా కలిగి ఉంది అన్ని అర్హత ఉన్నప్పటికి ఉద్యోగం లేక నోటిఫికేషన్స్ లేక చాలా మంది ఉంటున్నారు. అనేది చెప్పొచ్చు ప్రస్తుతం నిరుద్యోగిత నుంచి చాలమంది బయటపడి ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం మాగ్రామంలో 20 మందికి పైగా ఉద్యోగాలను. సాధించుకున్నారు. రాను రాను నిరుద్యోగితను చేధించటానికి ప్రస్తుతం ఉన్న ఉన్న విద్యార్థులు పై చదువులతో పై దృష్టి పెడుతున్నారని చెప్పవచ్చు.

తెలంగాణాలో ఉద్యమం - ప్రసర్వారాగాం.

తెలంగాణ ఉద్యమంలో ఈ మానవీజ్ఞ గ్రామంలో
కొంత మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.
అంతేకాకుండా వీరు ధర్నాలు. ర్యాలీలు. కూడ నిర్వహిం
చారు. అని మనం చెప్పుకోవచ్చు అంతేకాకుండా
తెలంగాణ రావటం కోసం ఉద్యమం సంయమంలో
విద్యార్థులను. బంద చేయటం వంటివి ఈ
మానవీజ్ఞ గ్రామంలో జరిగేటువి ఉద్యమంలో
కళాకరులు కూడ పాల్గొన్నారు పాటలు కూడా
పాడారు. అని చెప్పుకోవచ్చు తెలంగాణ ఉద్యమం
మా ఊరిపై ప్రభావం చూడు తాడు అని మనం
చెప్పుకోవచ్చు ఎందుకంటే తెలంగాణ వస్తే
మనకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మనకు
ఉద్యోగ అవకాశాలు కల్పన చేస్తారు. అని
గ్రామంలో ప్రజల ఒకేరు. స్వేచ్ఛ తెలవలసు
ఉపన్యాసాలు కూడా చెప్పేవారు.

అంతేకాకుండా తెలంగాణ వచ్చిన
తరువాత మా గ్రామంలో స్పష్టంగా కనిపిస్తున్నా
మార్పులు ఏమిటంటే మిషన భగీరథ

ద్వారా ఇంటి ఇంటికి వాటర్ అంతకాకుండా
రోడ్లు నిర్మాణాలు పూర్తి చేయడం విధివిధి
కి విధి దీపాలను చేపట్టడం అంతేకాకుండా
పరిశుభ్రత కోసం చెత్తబండి వాటి ద్వారా పరిశు
భ్రత 18 year's కలిగిన మహిళలకు, కళ్యాణ లక్ష్మి,
షాది ముబారక్ రైతుబంధు, మొదలైన
పథకాల ద్వారా చాలా మార్పులు మా
మాన వీధి గ్రామంలో వచ్చాయని చెప్పు
-కోవచ్చు.